నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

గురువారం 21 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 21, 2023

SANGAREDDY

పేజీలు : 8
PAGES


డ్రిప్, స్ప్రింక్లర్ల ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటల సాగు

ఆరుతడి పంటలకు డ్రిప్, స్ప్రింక్లర్ల వాడకంపై రైతుల ఆసక్తి

అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారుల సూచన

మధ్యపేజీల్లో..



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మడద గ్రామంలో స్ప్రింక్లర్ల ద్వారా వేరుశనగ పంటకు నీరందిస్తున్న దృశ్యం

## తుంపర సేద్యం..

# మెట్ట రైతుకు లాభం

### సూక్ష్మ, తుంపర సేద్యంతో సాగునీరు, శ్రమ ఆదా

**వ్యవసాయరంగంలో రైతులు** ఆధునిక పద్ధతులు పాటిస్తున్నారు. సులభ పద్ధతిలో వ్యవసాయం చేయడం, తక్కువ ఖర్చు, శ్రమతో ఎక్కువ దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. తక్కువ నీటి వనరులు ఉన్న హుస్నాబాద్ వంటి మెట్ట ప్రాంతాల్లో డ్రిప్, తుంపర సేద్యం వైపు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో తుంపర సేద్యం (డ్రిప్, స్ప్రింక్లర్ల) ద్వారా రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉంది. ఆరుతడి పంటలైన వేరుశనగ, శనగ, మొక్కజొన్న, బబ్బెర, కందులు, పెసర, పత్తి, పలు కూరగాయలు, ఆకు కూర పంటలను తుంపర సేద్యం ద్వారా విరివిగా పండించవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

- హుస్నాబాద్, డిసెంబర్ 20



జహీరాబాద్ ప్రాంతంలో యాసంగిలో రైతులు సాగుచేసిన పచ్చిమిర్చి

### యాసంగిలో ఆరుతడి పంటల సాగు మేలంటున్న అన్నదాతలు

- న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల్లో తెల్లజొన్న, శనగ సాగు
- జహీరాబాద్, కోహీర్, మొగుడంపల్లి మండలాల్లో ఆలుగడ్డ సాగు
- పెరిగిన కూరగాయలు, పూల సాగు
- మార్కెట్‌లో డిమాండ్ ఆధారంగా పంటలు పండిస్తున్న రైతులు
- పంట మార్పిడితో అధిక దిగుబడులు
- వాణిజ్య పంటలు, కూరగాయల సాగుకు ఎర్రనేలలు అనుకూలం



జహీరాబాద్ శివారులో రైతులు సాగుచేస్తున్న వంకాయ

# వాణిజ్య పంటల సాగుకు.. మొగ్గు

**యాసంగిలో జహీరాబాద్ ప్రాంత అన్నదాతలు** ఆరుతడి, వాణిజ్య పంటల సాగుకు మొగ్గు చూపుతున్నారు. వానకాలంలో పుష్కలంగా వానలు కురవడం, వ్యవసాయ బావుల్లో నీరు ఉండడంతో పాటు వాతావరణం అనుకూలంగా ఉండడంతో రైతులు ఆరుతడి పంటలపై ఆసక్తి చూపుతున్నారు. యాసంగిలో పంట మార్పిడి కోసం భూములు సిద్ధం చేసిన రైతులు మార్కెట్‌లో అధిక ఆదాయం వచ్చే పంటలైన శనగ, తెల్లజొన్న, మొక్కజొన్న, కూరగాయ పంటలు సాగుచేస్తున్నారు. ఎర్ర నేలలు వాణిజ్య పంటలకు అనుకూలం కావడంతో రైతులు సంప్రదాయ పద్ధతుల్లో కాకుండా ఆధునిక పద్ధతైన బిందు సేద్యంతో పంటలు పండిస్తున్నారు. జహీరాబాద్ డివిజన్‌లోని న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల్లో రైతులు ఈ యాసంగిలో తెల్లజొన్న, శనగ పంట అధికంగా సాగు చేస్తున్నారు. జహీరాబాద్, కోహీర్ మండలాల్లో కర్షకులు అధికంగా కూరగాయ పంటలు సాగుచేస్తూ అధిక ఆదాయం పొందుతున్నారు.

మధ్యపేజీల్లో..

- జహీరాబాద్, డిసెంబర్ 20

# లక్ష్యం చేరని సీఎంఆర్

- గత ఆర్థిక సంవత్సరం మిల్లింగ్‌కు 6.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం
- ఇప్పటి వరకు ఇచ్చింది 1,81,416
- రావాల్సింది 2.80 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం
- గడువు ముగిసినా ఇప్పటికీ స్పందన కరువు
- గతంలో జరిమానా విధించినా మారని మిల్లర్లు
- బ్లాక్‌లిస్ట్‌లో ఆరు రైస్‌మిల్లులు...
- ఈనెల 31లోగా సరఫరా చేయాలని ఆదేశాలు

మధ్యపేజీల్లో..

మెదక్ జిల్లాలో మిల్లుల్లోనే నిలిచిపోయిన ధాన్యం

మెదక్ జిల్లాలో గత ఆర్థిక సంవత్సరం కస్టమ్ మిల్లింగ్ రైస్ నిర్దేశిత లక్ష్యాన్ని చేరలేదు. యాసంగి, వానకాలం సీజన్లలో 6.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 160 రైస్ మిల్లులకు అందజేయగా, 4.63లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం పౌరసరఫరాల శాఖకు ఇవ్వాలని టార్గెట్ విధించారు. కాగా, ఇప్పటివరకు 1,81,416 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారు. పెండింగ్‌లో ఉన్న 2.80లక్షల మెట్రిక్ టన్నులను ఈ నెల 31లోగా అందజేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

- మెదక్ (నమస్తే తెలంగాణ), డిసెంబర్ 20



రామాయంపేటలో మిల్లును తనిఖీ చేస్తున్న పౌరసరఫరాలశాఖ అధికారులు

## పార్లమెంట్ ఎన్నికలకు

# సిద్ధంకండి

- పకడ్బందీ ఏర్పాట్లు చేయండి
- 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి
- మార్పులు, చేర్పుల దరఖాస్తులను పరిష్కరించాలి
- జాబితాలో తప్పులు ఉండొద్దు
- రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు, డీఆర్‌వో

8

# ఉప సర్పంచ్ దారుణ హత్య

- భూవివాదంతో తమ్ముడిని కొట్టి చంపిన అన్న
- నిందితుడిని కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన
- మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం శాలిపేటలో విషాదఛాయలు

3



మృతుడు ఉపసర్పంచ్ ఆంజనేయులు (ఫైల్)